# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 07 సెప్టెంబరు , 2025 | పేజీలు : 06





**వడ్డెమాను నారయ్య కడవరకూ కమ్యూనిస్టు పార్టీలోనే**

## ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచినా భోజనంలో నాణ్యత ఏదీ?

### మోడల్ స్కూల్,జూనియర్ కళాశాల హాస్టల్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**ప్రజాపక్షం/మర్రిగూడ :** ప్రభుత్వం విద్యార్థిలకు మంచి భోజనం పెట్టాలని మెస్ చార్జీలు పెంచినప్పటికీ విద్యార్థులకు పెట్టె భోజనంలో నాణ్యత ఉండడం లేదని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాల వసతి గృహాన్ని ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి శనివారం తనిఖీ చేశారు.విద్యార్థినుల డార్మెటరీ హాల్, డైనింగ్ హాల్, వంటగది, బాత్రూంలు, లెట్ రూమ్ లు పరిశీలించి నాన్యమైన భోజనం పెడుతున్నారా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మోడల్ పాఠశాలను పరిశీలించారు తరగతిగదులు ఆటస్థలం పరిశీలించి మోడల్ పాఠశాల అభివృద్ధికి స్థానిక నాయకులతో కమిటీ ఉంటుందని, వారందరూ వచ్చి మోడల్ పాఠశాలలో ఏ ఏ సమస్యలు ఉన్నాయని విషయాలకు సంబంధించి పరిశీలన చేసి పరిష్కరిస్తారని తెలిపారు. అనంతరం కస్తూరిబా పాఠశాలకు చేరుకొని రూ.1 కోటి 25 లక్షల తన సొంత ఖర్చుతో నిర్మిస్తున్న తొమ్మిది నూతన తరగతి గదులను, 30కి పైగా బాత్రూంలు లెట్ రూమ్ లను, మురుగునీటి వ్యవస్థను పరిశీలించారు.కస్తూరిబా పాఠశాల ఆవరణలో ఉన్న విద్యుత్ స్తంభాలను తీగలను వెంటనే తొలగించాలని విద్యుత్ అధికారులను ఫోన్లో ఆదేశించారు... కస్తూరిబా పాఠశాల విద్యార్థినులకు ఆడుకోవడానికి నూతన ఆటస్థలం పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను సర్వే చేయించి ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని అక్కడే ఉన్న రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆట స్థలాన్ని ప్రభుత్వ భూమి ఎంతవరకు ఉంటే అంత వరకు విస్తరించాలని సూచించారు.ఎమ్మెల్యే వెంట డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తోపాటు మండల నాయకులు పాల్గొన్నారు.



## సమ్మెట దెబ్బలు వేస్తేనే బుక్కెడు బువ్వ

### పొట్టకూటి కోసం బీట్ కమ్మరుల బతుకులు
### పొద్దంతా పనిచేసినా పూట గడవని పరిస్థితి
### ప్రభుత్వం స్పందించి రుణాలు ఇవ్వాలని వేడుకోలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పొట్ట తిప్పల కోసం బీట్ కమ్మరుల బాధలు అన్నీ ఇన్ని కావు కడుపు నిండాలంటే సమ్మెట దెబ్బలు వేయాల్సిందే పొద్దంతా పనిచేసిన 500 కంటే ఎక్కువ రావుని ఒళ్లంతా హూనం అయ్యేంతవరకు ప్రతిరోజు సమ్మెట కొట్టి కుటుంబాన్ని నడిపించవలసిందేన్నారు. మిర్యాలగూడ మండలం సుబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కర్నాటి వెంకటేశ్వర్లు పద్మలు గత 22 సంవత్సరాలుగా పట్టణంలోని బస్టాండు సమీపంలో విద్యుత్ కార్యాలయం ఎదుట గొడ్డలన్లు, కత్తులు, పారలు గడ్డపారలు, తయారుచేస్తూ జీవనం కొనసాగుతున్నామని తెలిపారు. పొద్దంతా పనిచేస్తే కనీసం పూట గడవడం లేదని మార్కెట్లో రెడీమేడ్ పనిముట్లు అందుబాటులో ఉండడంతో మాకు గిరాకులు తగ్గాయని ఆవేదన వ్యక్తం చేశారు. మా కుటుంబం గడవాలంటే సమ్మెట దెబ్బలు వేయాల్సిందేనని సమ్మెట కొట్టడంతో పొద్దంతా ఒల్లంతహూనమై విపరీతమైన నొప్పులతో సతమతమవుతున్నామన్నారు. వేరే పనులు చేయలేక కులవృత్తులను చేయాల్సి వస్తుందని కుల వృత్తులను నమ్ముకుంటే ఉపాసన ఉండాల్సిందేనని మా పిల్లలకు స్కూల్ ఫీజులు బట్టలు కూడా కొని ఇవ్వని జీవితం మాదని. ప్రభుత్వం ఎంతోమంది కులవృత్తిదారులకు లోన్లు అందించి ఆదుకోవడం జరుగుతుందని మాకు మాత్రం ఇంతవరకు ఎలాంటి రుణాలు రాలేదని రుణాలకు అప్లై చేసుకోవాలని చెప్పిన వారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రుణాల అందించి ఆదుకోవాలని కోరారు.






## త్వరగ్గా దరఖాస్తుల స్వీకరణ

### కెజిబివి విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం భుజించిన నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





## మిర్యాలగూడలో భారీ చోరీ

### హోటల్ గది లాకర్ నుంచి రూ.82లక్షలు మాయం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే హనుమాన్‌పేటలోని వైష్ణవి హోటల్‌లో దొంగతం జరిగిన విషయం శనివారం వెలుగులోకి వచ్చింది. బాధితులు, డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన రావిరాల రవికుమార్ అనే వ్యక్తి గత కొద్ది సంవత్సరాల నుంచి వైష్ణవి హోటల్‌ను లీజ్‌కు తీసుకోని నిర్వహిస్తున్నాడు. హోటల్ మొదటి అంతస్తులోని ఓ గదిని ఆఫీస్ రూమ్‌గా వినియోగిస్తూ శుక్రవారం రాత్రి అందులోని లాకర్‌లో రూ.82లక్షలకు పైగా నగదు ఉంచి ఇంటికి వెళ్లాడు. శనివారం పొద్దున వచ్చి చూడగా గది తలుపులు తెరిచి ఉండడంతోపాటు లాకర్ తాళాలు తెరిచి ఉన్నాయి. అందులో దాచి ఉంచిన నగదు లేకపోవడంతో వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంఘటన స్థలాన్ని డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐలు నాగభూషణరావు, సోమనర్సయ్య, పీఎన్‌డీ.ప్రసాద్‌లు పరిశీలించి దొంగతనం జరిగిన తీరును తెలుసుకున్నారు. గదిని క్లూస్ టీం బృందంతోపాటు డాగ్ స్క్వాడ్ సిబ్బంది పరిశీలించి ఆధారాలు సేకరించినట్లు డీఎస్పీ తెలిపారు. రాత్రి 2గంటల తరువాత దొంగతనం జరిగినట్లు భావిస్తున్న పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అనంత పద్మనాభ స్వామి వ్రత పూజలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణం లోని అనంత చతుర్దశి సందర్భంగా శనివారం స్థానిక శ్రీనగర్ కాలనీలో అనంత పద్మనాభస్వామి వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. 16 రకాల వంటలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు వాయినాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో చొక్కారపు మాధవి, వెంకటేశ్వర్లు, రాధిక, రమా, నిర్మల, సంధ్య, కవిత పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా నార్కట్ పల్లి మండలంలోని అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటర్ల ముసాయిదా జాబితా,పోలింగ్ కేంద్రాల



ముసయిదా జాబితాను శనివారం మండల పరిషత్ కార్యాలయంతో పాటు అన్ని గ్రామ పంచాయితీలలో ప్రదర్శించనైనదని ఎంపీడీఓ ఉమేష్ కుమార్ తెలిపారు. ఓటర్ల ముసాయిదా జాబితాపై పోలింగ్ కేంద్రాలా ముసయిదా జాబితాపై అభ్యంతరాలను ఈనెల 6 నుండి 8 వరకు స్వీకరించబడునని అభ్యంతరాలను గ్రామపంచాయతీ కార్యదర్శి గాని లేదా మండల పరిషత్ కార్యాలయంలో గాని స్వీకరించబడునని ఎంపీడీఓ తెలిపారు.



## చదువులో రాణించాలి

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో రాణించాలని చిమిర్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శరత్‌బాబు అన్నారు. శనివారం స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ మండలస్థాయి క్రీడా పోటీల్లో వాలీబాట్ పోటీల్లో చిమిర్యాల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం కైవసం చేసుకున్నట్లు తెలిపారు. పిఇటీ కళ్యాణ్, స్కూల్ కమిటి చైర్మన్ లక్ష్మి బాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటర్ల అభ్యంతరాలపై దరఖాస్తు



**ప్రజాపక్షం/చింతలపాలెం:** 2వ విడత సాధారణ ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు 2025 లకు సంబంధించిన ఎంపిటిసి ముసాయిదా ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను మండల పరిషత్ కార్యాలయ అధికారులు శనివారం విడుదల చేశారు. ఇందులో ఏమైనా అభ్యంతరాలుంటే ఈనెల 6వతేదీ నుండి 8వ తేదీలోగా రాతపూర్వకంగా సంబంధించి 16 గ్రామ పంచాయతీల నందు పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివో వివి రామచందర్‌రావు కోరారు. ఓటర్ల జాబితాను విడుదల చేసిన వారిలో ఎంపీవో భూపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేడు చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం మూసివేత

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** జిల్లా కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం ఆదివారం సాయంత్రం మూసివేయనున్నట్లు ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, కార్యనిర్వాహణాధికారి ఏరువ శ్రీనివాసరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రాత్రి 9.56 నిమిషముల నుండి ప్రారంభమై అర్థరాత్రి 1.26 నిమిషముల వరకు సంపూర్ణ రాహుగ్రస్త చంద్రగ్రహణం ఉన్నందున ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆలయం మూసివేసి తిరిగి సోమవారం తెల్లవారుజామున తెరిచి సంప్రోక్షణ కార్యక్రమములు, తిరుమంజన స్నపనములు నిర్వహించి తదనంతరం భక్తులకు ఉదయం 9 గంటల తరువాత స్వామి వారి దర్శనము కల్పించనున్నట్లు వివరించారు.

## ఓటరు లిస్టు ప్రదర్శన

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండల ప్రజా పరిషత్ కార్యాలయం అడ్డగూడూరు నందు పి.శంకరయ్య ఎంపీడీఓ, ఎంపీటీసీ ఓటర్ లిస్ట్ శనివారం ప్రదర్శించారు. పోలింగ్ కేంద్రాల జాబితా మండల పరిషత్‌లో ప్రదర్శించారు. అభ్యంతరాలు ఉంటే అడ్డగూడూరు మండల పరిషత్ కార్యాలయంలో పిర్యాదు చేయవచ్చు అని ఎంపిడివో తెలిపారు.



## భక్తిమార్గంతోనే శాంతి సౌభ్రాతృత్వం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** భక్తి మార్గంతోనే శాంతి సౌభ్రాతృత్వం నెలకొంటుందని పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు, బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 45వ వార్డులో గణేష్ నిమజ్జన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి వంటి పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యం ఆయుష్షులతో ఉండాలని కోరారు. అనంతరం లడ్డు వేలంపాట, లక్కీ డ్రా కార్యక్రమం జరిగింది. 21 కేజీల లడ్డూ వేలంపాట జల్లిపల్లి నాగమణి కృష్ణ రూ. 20,016లకు కైవసం చేసుకున్నారు. 11 కేజీల లక్కీ



డ్రాలో శీలం శ్రీలత నరసింహ, మూడు కేజీల లడ్డను రూ.12,116లకు రాజపేట అవనిజ, భా వన, శివసాయి గెలుపొందారు. గజానన కమిటి సభ్యులు రత్నావతు ప్రశాంత్, మునగాల సంతోష్, మాధురి, గూడూరు రాజు, వెంకటేశ్వర్లు, శివ, రాకే ష్, సంతోష్, వినయ్ పాల్గొన్నారు.

## కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న బిజెపి



**ప్రజాపక్షం/కోదాడ:** కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర బిజేపి ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్పేందుకు కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కోదాడ పట్టణ కూరగాయల మార్కెట్ హమాలీ వర్కర్స్ యూనియన్ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నో పోరాటాలు చేసి చనిపోయిన కార్మిక అమరవీరుల సాక్షిగా తెచ్చుకున్న కార్మిక చట్టాలను నేడు బిజేపి ప్రభుత్వం పార్లమెంట్‌లో యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికులకు అన్యాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, మేస్త్రీ ఏసోబు, బి.శ్రీనివాస్, రాంబాబు, వెంకన్న పాల్గొన్నారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులుగా పి.వెంకటరెడ్డి, మంద ఉపేందర్, ఉపాధ్యక్షులుగా సిద్దెల రాంబాబు, సహాయ కార్యదర్శిగా మంద నాగయ్య, కోశాధికారిగా ఆర్.వెంకటేశ్వర్లు, మరో పదిమందితో కమిటిని ఎన్నుకున్నారు.

## సంచార జాతులకు బడ్జెట్లో నిధులు కేటాయించాలి

**ప్రజాపక్షం/బీబీనగర్ :** సంచార జాతుల వారికి తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించి ఆదుకోవాలని సంచార జాతుల జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటుపల్లి లక్ష్మీ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బీబీనగర్ మండల కేంద్రంలో ఈ నెల 10న హైదరాబాద్ రాజధాని రవీంద్రభారతిలో జరిగే సంచార జాతుల విముక్తి దినోత్సవ వేడుకల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా ఊరు తిరుగుతూ చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ జీవనోపాధి గడుపుతున్న సంచార జాతుల వారిని ప్రభుత్వం గుర్తించి కులాల వారిగా విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈనెల 10న జరిగే విముక్తి జాతుల దినోత్సవానికి మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు కోట అనిత, మండల అధ్యక్షులు మర్రి ఆనంద్, గౌరవ అధ్యక్షులు ,శంకర్ కమిటీ సభ్యులు పసునూరిపసునూరి సతీష్, మర్రి శ్రీధర్, భారతమ్మ, రమాదేవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేత పరిశ్రమలను సందర్శించిన విద్యార్థులు

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థులు మండలంలోని నేరడ గ్రామాన్ని శనివారం సందర్శించారు. గ్రామంలో గల పవర్‌లూమ్, హ్యాండ్‌లూమ్ పరిశ్రమలను సందర్శించిన వారు బట్టలు వాటిపై తయారయ్యే విధానాన్ని తెలుసుకున్నారు. తరగతి గదులలో బట్టలు తయారు చేసే విధానాన్ని వినడం ద్వారా తెలుసుకున్న విద్యార్థులు నేడు దానిని ప్రత్యక్షంగా వీక్షించడం ద్వారా మరింత అవగాహనను ఏర్పరుచుకున్నారు. విద్యార్థులకు నేత కార్మికులు మిర్యాల ప్రభాకర్ బట్టల తయారీ విధానం గురించి విపులంగా వివరించారు. పత్తి వడకడం, నూలు నేయడం, నూలుకు రంగులు అద్దడం, కండెలు పట్టడం, బట్ట తయారు చేయడం తదితర విషయాల గురించి ఆయన వివరించారు. పవర్‌లూమ్ మిషన్‌ల పైనే కాకుండా, మగ్గంపై బట్ట తయారీ పద్ధతులను విద్యార్థులు తెలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం సాగు, తాగు నీటి అవసరాల గురించి విద్యార్థులు తెలుసుకోవడం కోసం నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లంల గ్రామంలోని ఉదయసముద్రానికి ఉపాధ్యాయులు విద్యార్థులను తీసుకుని వెళ్ళారు. రిజర్వాయర్ వల్ల కలిగే ఉపయోగాల గురించి ఉపాధ్యాయులు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయులు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పెద్ది పద్మ, నమ్ముల ఆనందకుమార్, నర్రా భిక్షంరెడ్డి, షమీము న్నీసా బేగం, పి సంతోష, ఎస్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ, మండల పరిషత్‌లో ఫిర్యాదు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే గ్రామ పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాలలో ఫిర్యాదు చేసుకోవచ్చని మండల అభివృద్ధి అధికారి రాపర్తి భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఎంపీటీసీ, జడ్పిటిసి 2025 ఎన్నికల నిర్వహణలో భాగంగా మండల వ్యాప్తంగా ఫోటో ఓటర్ల జాబితా ముసాయిదా పోలింగ్ స్టేషన్స్ వివరాలు గ్రామపంచాయతీ, మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. పోచంపల్లి మండలంలోని మొత్తం ఓటర్ల సంఖ్య 27,497. ప్రస్తుతం ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎలక్షన్ల కోసం ప్రతిపాదిస్తున్న పోలింగ్ స్టేషన్ల సంఖ్య 54. ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా ఫోటో ఓటర్ల జాబితా ముసాయిదాపై అభ్యంతరాల కోసం అఖిలపక్ష సమావేశాన్ని రేపు ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## బాలకృష్ణారెడ్డి ఆశయాలు సాధిద్దాం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు పోరాట యోధుడు జిట్ట బాలకృష్ణారెడ్డి ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి బాలకృష్ణ తండ్రి బాల్‌రెడ్డి భార్య సునీతతో కలసి పూలమాలలు వేశారు. ప్రథమ వర్ధంతి సందర్భంగా వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, రాచమల్ల శ్రీనివాస్, గాదె నరేందర్ రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, వాకిటి గణేష్ రెడ్డి, వాకిటి సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మండలంలోని కొండమడుగు మెట్టు వద్ద మంగల్ మైసమ్మ ఆలయం వద్ద జిట్టా యువసేన ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## చదువే విద్యార్థులకు భవిత



**ప్రజాపక్షం/బీబీనగర్ :** చదువే విద్యార్థిని, విద్యార్థుల తలరాతను మారుస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి అన్నారు. శనివారం బీబీనగర్ మండల కేంద్రం పిఆర్‌జి గార్డెన్‌లో హారిక ఉన్నత పాఠశాల 37వ వార్షికోత్సవ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల కార్స్పాండెంట్ కే.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొటోల్ల శ్యామ్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు కూలి నరేందర్ రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘనంగా సన్మానం

**ప్రజాపక్షం/చండూరు:** మండల పరిదిలోని ఎంపీ యుపిఎస్ కొండాపురం పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అక్కినపల్లి భద్రయ్య సెప్టెంబర్ 5న జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన సందర్భంగా శనివారం కొండాపురం పాఠశాలలో తోటి ఉపాధ్యాయులు , గ్రామ స్థాయి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భూతం ముత్యాలు, ఉపాధ్యాయులు వి.భగవంతురెడ్డి, జె.పావని, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.ముఖేష్, వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయితీ కార్యదర్శి పాండురంగం పాల్గొన్నారు.





## మాజీ జెడ్పీటిసి కుటుంబాన్ని పరామర్శ

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మాజీ జెడ్పీటిసి సభ్యులు చీర్ల రాజేశ్వర్ యాదవ్ మాతృమూర్తి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ వారి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎల్‌హెచ్‌పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు వినోద్ నాయక్, మండల ఎల్‌హెచ్‌పిఎస్ అధ్యక్షులు కృష్ణా నాయక్, యువజన శాఖ అధ్యక్షులు పరమేష్ నాయక్, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల



**ప్రజాపక్షం/నూతనకల్ :** సాధారణ ఎన్నికల్లో భాగంగా ఎంపిటిసి స్థానాలవారీగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలను, పోలింగ్ కేంద్రాల నమూనా జాబితాలను మండల పరిషత్ కార్యాలయం నూతనకల్ నందు డిస్‌ప్లే (వెల్లడించడం) చేసినట్లు ఎంపిడిఓ సునీత తెలిపారు. మొత్తం ఎంపిటిసి స్థానాలు 10, పోలింగ్ స్టేషన్స్ 53, మొత్తం మండల ఓటర్లు 29,066 కాగా ఇందులో పురుషులు 14,503, మహిళలు 14,563 గా ఉన్నట్లుగా వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దివంగత జిట్టా బాలక్రిష్ణా రెడ్డి మొదటి వర్ధంతి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు, తెలంగాణకు మొట్టమొదటి ఫ్లోరైడ్ రహిత నీటిని అందించిన సుజలదాత, అభినవ వివేకానంద, యువజన సంఘాల వారధి, భువనగిరి ముద్దుబిడ్డ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ జిట్టా బాలక్రిష్ణా రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని వారి విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రైతు బజార్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రేడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారి సతీమణి జిట్ట సునీత బాలకృష్ణారెడ్డి, వారి కుటుంబ సభ్యులు, భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, డాక్టర్ చెరుకు సుధాకర్, మున్సిపల్ మాజీ చైర్మన్లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఎనబోయిన ఆంజనేయులు హాజరైయారు.



## విశ్వభారత్ స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని ముల్కలపల్లి గ్రామ పరిధి విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా ఒక్కరోజు విధులను నిర్వర్తించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రతిమ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, రాబోవు కాలంలో పిల్లలు ఉపాధ్యాయులు చెప్పే బోధనలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్‌గా దుర్గాప్రసాద్, డీఈఓగా వినోద్ కుమార్, ఎంఈఓగా శ్రీ వర్షిని, కరస్పాండెంట్‌గా చైత్రిక్, డైరెక్టర్ గా పెండెం అక్షిత, ప్రిన్సిపల్‌గా శ్రీనిధి బాధ్యతలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కీసర అరుంధతి విద్యాలయం ప్రిన్సిపల్ ప్రసన్న, ఉపాధ్యాయులు లావణ్య, రమలీల, రాజేశ్వరి, శైలజ, కల్పన, శిరీష స్వీటీ రెడ్డి, నవనీత, కవిత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా గణపతి రథోత్సవం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఎలాంటి శబ్ద కాలుష్యం లేకుండా సాంప్రదాయ మంగళ వాయిద్యాలతో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించి ఆదర్శంగా నిలిచేలా శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం రథోత్సవాన్ని ప్రారంభించారు. డిజె సౌండ్ హోరు లేకుండా సహజ సిద్ధమైన అరటి, కొబ్బరి, మామిడి, తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరింపబడిన రథంపై గణనాధుని ఊరేగింపు మేళతాళాలు, మృదంగ వాయిద్యాలు, కోలాటం, భక్తి రస విన్యాసాల నడుమ పట్టణ పురవీధుల గుండా సాగింది. ఈ కార్యక్రమంలో అభినవ యూత్ అధ్యక్షులు జోగు రవీందర్, దేవాలయ అధ్యక్షుడు కడవేరు వెంకటేశం, ఉత్సవ మూర్తి దాత భారత వాసుదేవ్, శ్రీ మార్కండేయ స్వామి దేవాలయ అధ్యక్షులు సీత సత్యనారాయణ, జాతీయ బీసీ సంఘం నాయకులు సూర్యనారాయణ, నరేందర్, భజన మండలి అధ్యక్షులు రవ్వ లక్ష్మ ణ్, దేవాలయ ధర్మకర్త మండలి సభ్యులు కార్యదర్శి సీత కృష్ణ, ముసునూరు యాదగిరి, భోగ విజయకుమార్ పాల్గొన్నారు.

## జర్నలిస్టు భాస్కర్ మృతి పట్ల ఎమ్మెల్యే దిగ్భ్రాంతి





**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ టీవీ 5 రిపోర్టర్ దండ భాస్కర్ శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి శనివారం భాస్కర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తక్షణ సహాయంగా వారి కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయం అందచేశారు. భాస్కర్ అకాల మరణం బాధాకరమన్నారు. ఇద్దరి కుమార్తెలకు తండ్రి లేని లోటు తీర్చలేనిదన్నారు. వారికి అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, డీసీసీ కార్యదర్శి చిలుకూరి బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణ, బండి యాదగిరి రెడ్డి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

**మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శ...**

పట్టణానికి చెందిన టీవీ 5 జర్నలిస్టు దండ భాస్కర్ శుక్రవారం రాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు శనివారం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఘనంగా గురుపూజోత్సవం





**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని స్థానిక వివేకానంద డివైన్ మోడల్ స్కూల్‌లో శనివారం గురుపూజోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగు దశాబ్ధాలు పైబడి పాఠశాల నిర్వహణలో ఎంతో అనుభవంతో విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దిన పాఠశాల వ్యవస్థాపకుడు మల్లిఖార్జున్‌ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు ఆస్మాకు రూ.25వేలు, ఉపాధ్యాయులు గోశిక సుధారాణి, వెలిమినేటి మల్లేష్, బందెల అనిత, మారోజు సునీత, ఉట్కూరి శాంతి, నాగరాజు, రేణకలకు రూ.10వేల నగదు బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

**కృష్ణవేణి పాఠశాలలో...** మండల కేంద్రంలోని కృష్ణవేని పాఠశాలలో గురుపూజోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బి.యాదగిరిలు మాట్లాడుతూ సమాజ సంస్కరణ ఉపాధ్యాయుల భుజస్కందాలపై ఉందన్నారు. అనంతరం పోటీల్లో విజేతలైన ఉపాధ్యాయులకు బహుమతులు అందించారు.

## ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేసే కుట్ర

**ప్రజాపక్షం/చండూరు:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేకుట్ర చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైకరికి నిరసనగా సెప్టెంబర్ 8 సోమవారం చండూరు తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ రంగ కూలీలకు పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకం పని ప్రదేశంలో అన్ని వసతులతో కూడిన సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి 70వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి కూలీకి సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి రోజువారి వేతనం 700రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాలలో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,ప్రతి వ్యవసాయ కుటుంబానికి 12వేలు ఇవ్వాలని,సామాజిక పెన్షన్ ను 6వేలకు పెంచాలని, గృహాలక్ష్మీ పథకంతో నెలకు 25వందలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగి ప్రవీన్ , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషన్ నోటిఫికేషన్ ప్రకారం ఎంపీటీసీ, జడ్పీటీ2025 ఎన్నికలు నిర్వహించేందుకుగాను డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితాను, పోలింగ్ కేంద్రాల జాబితాను శనివారం ఎంపీడీవో శేషగిరి శర్మ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 19 ఎంపీటీసీలు, ఒక జడ్పీటీసీ స్థానాలు కాగా మిర్యాలగూడ మండలంలో ఓటర్లు 55,180 మంది, 99 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల, పోలింగ్ కేంద్రాల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు దరఖాస్తులు అందించాలన్నారు. అదేవిధంగా ఈనెల 8న స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించనున్నందున సకాలంలో హాజరై అభ్యంతరాలు, సూచనలు అందించాలన్నారు. తుది జాబితాను ఈనెల 10 ప్రదర్శించడం జరుగుతుందన్నారు.

## డిండి ప్రాజెక్టులో మత్స్య కార్మికుడి మృతి



**ప్రజాపక్షం/డిండి;** నల్గొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టులో డిండి గ్రామానికి చెందిన మత్స్య కార్మికుడు మేకల మల్లయ్య తండ్రి లోకయ్య 48 సంవత్సరాలు ప్రమాదవశాత్తు శనివారం మాద్యాహ్న సమయంలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నిటిలో మునిగి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మృతదేహాన్ని స్థానికుల సహాయంతో ఒడ్డుకు చేర్చి పోస్టుమార్టం నిమిత్తము దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై సి.హెచ్ బాలకృష్ణ తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైనందుకు అభినందనలు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయులకుగాను అందించే అవార్డులలో భాగంగా 2025 జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకుగాను యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న పంతులు మధుబాబు ఎంపికయ్యారు. ఈ మేరకు అయన యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా శుక్రవారం అవార్డును అందుకొని ఎంపిక చేసిన కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ముక్తాపూర్ మాజీ కౌన్సిలర్ మాజీ సర్పంచ్ కొంగరి కృష్ణ, మాజీ సర్పంచ్ ము నుకుంట్ల బాలచందర్ గౌడ్, బండారు ప్రకాష్ రెడ్డి, రాజ మ ల్లేశం గౌడ్, నక్కల రాజి రెడ్డి, సాయిలు ఘనంగా సన్మానించారు.

# అంగరంగా వైభవంగా గణనాధుల నిమజ్జనం







**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని సాగర్‌రోడ్డు తిరుమల నగర్‌లో నిర్వహించిన గణేష్ నిమజ్జనంలో శనివారం ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం పాల్గొన్నారు. గణేషుని వద్ద ఆయన కొబ్బరికాయ కొట్టి శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనసంస్కృతి, సాంప్రదాయలకు అనుగునంగా గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. అనంతరం తిరుమల నగర్ గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు ఎంఎల్‌సి సత్యంను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, కట్టబోయిన శ్రీనివాస్, చందా దనంజయ,సోమ్లానాయక్, సురకారపు చిన్నమారయ్య, నీల లక్ష్మయ్య, జటమోని యాదయ్య బచ్చు వెంకటేశ్వర్లు, ముచ్చర్ల కరుణాకర్ భక్తులు తదితరుల పాల్గొన్నారు.

మండల పరిధిలో నెలకోల్పిన గణనాదులను భక్తులు నవరాత్రులు భక్తి, శ్రద్దలతో పూజించి శనివారం అంగరంగ వైభవంగా కోలాటాల నృత్యాలు, డప్పు చప్పుల్ల మధ్య పురవీధులగుండా ఊరేగించి నిమజ్జనాలు నిర్వహించారు. భరత్‌నగర్‌లో భరత్‌నగర్ యూత్ లడ్డును రూ.1,25,116లకు కైవసం చేసుకున్నారు. ఎస్‌పిఎల్ క్రికెట్ టీం ఆధ్వర్యంలో నెలకోల్పిన గణేష్ వద్ద 25 కేజీల లడ్డు, 1 గ్రాం బంగారం సి.ఏ.పల్లికి చెందిన పిల్లి అంజయ్య లక్కి డ్రాలో గెలుపొందారు. కలశం, పట్టువస్త్రాలను భరత్‌నగర్‌కు చెందిన కె.ఎస్.వాస్ 5 తులాల వెండిని లక్కి డ్రాలో గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పసునూరి యేగేందర్‌రెడ్డి, జితేందర్, మురళి, కొడిదాల వెంకటయ్య, జయశంకర్, మాడ్గుల యాదగిరి, కర్నాటి శ్రీనివాస్, సూర్య ప్రకాశ్, వేణుగోపాల్‌రెడ్డి, సత్యమయ్య, బొడ్డుపల్లి శ్రీను, భక్తులు తదితరుల పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనం శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. కొందరు శనివారం కూడా నిమర్జనం చేసారు. భక్తులు భారీగా పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో కోళాటంతో సౌండ్ బాక్స్‌లతో భజనలు వేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. నిమర్జనంలో ఏలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు గ్రామ పెద్దలు పర్యవేక్షించారు.



## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది

**ప్రజాపక్షం/నందికొండ:** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని క్రాంతి యువజన సంఘం నాయకులు అన్నారు. నాగార్జునసాగర్ హిల్ కాలనీ లో జరుగుతున్న 23వ గణేష్ నవరాత్రి ఉత్సవాల వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద శనివారం క్రాంతి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయపురి టౌన్ సిఐ శ్రీను నాయక్ విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రాంతి యువజన సేవా సంఘం అధ్యక్షులు శివ, ఉపాధ్యక్షులు నిమ్స్ శివ, కోశాధికారి వెంకట్, సత్యనారాయణ, సాయి, నిఖిల్, వార్డెన్ సాయి, శివ నాగులు, భరద్వాజ్, సైదులు, హేమంత్, పవన్, జీవన్, శీను, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నారయ్య మృతి బాధాకరం



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండల ఖానాపూర్ గ్రామానికి చెందిన వడ్డెమాను నారయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అద్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం ఖానాపూర్ గ్రామంలో నారయ్య మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాడ సానుభూతి తెలిపారు. నారయ్య ఆత్మకు శాంతి చేకురాలని భగవంతుని ప్రార్ధించారు. ఆయన వెంట బీఆర్ఎస్ సూదిని కృష్ణారెడ్డి, బొడ్డుపల్లి జయంత్, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులసిరామ్, వడ్డెమాను శంకర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోపినాధ్‌కు సన్మానం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఓ అండ్ ఎం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా గోపినాద్ ఇటీవల బాధ్యతలు స్వీకరించగా బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈఈ గోపినాద్‌కు బొకే, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్‌నాయక్, బంజారా సంఘం నాయకులు కెతావత్ సీతారాంనాయక్, మాతృనాయక్, నానినాయక్, బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీయాదవ్, క్యాంప్ ఉద్యోగుల సంఘం నాయకులు కోల సైదులు తదితరులు ఉన్నారు.

## జిట్టా సేవలు చరిత్ర మరువదు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** జిట్ట బాలకృష్ణారెడ్డి సేవలు చరిత్ర మరువదనీ తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడుగా త్యాగ ధనుడు బాలకృష్ణారెడ్డి అని అభిమాన సంఘం నాయకులు కొనియాడారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రావుల యాదగిరి, బాలం రామకృష్ణ, ముద్దం సత్యం, జిట్టా బాలకృష్ణ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మహేష్ అంత్యక్రియలు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ నకిరేకంటి మహేష్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వారి అంత్యక్రియలు గ్రామంలో సాయంత్రం నిర్వహించగా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి పాల్గొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి రూ.25వేల ఆర్ధిక సహాయం అందించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఎడ్ల నరేందర్‌రెడ్డి రూ.10వేల ఆర్ధిక సహాయం చేశారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ఆయన వెంట ఇడెం శ్రీనివాస్, పున్న వెంకటేశం, ఎడ్ల నరేందర్‌రెడ్డి, పిట్ట మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సురేందర్‌రావు జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/ రామన్నపేట: పట్టణంలో మండల కాంగ్రెస్ నాయకుడు బొడ్డు సురేందరరావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంపిణి చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జమీరొద్దిన్, నాయకులు గోదాసు పృద్వీరాజ్, అప్పం లక్ష్మీనర్సు, ఆముద లక్ష్మణ్, గోదాసు శ్రీమన్నారాయణ, రాఘవులు, అనంతకుమార్, మీర్జా అస్లాంబేగ్, గొలుసుల ప్రసాద్, చల్ల సత్యప్రకాశ్, ఆవుల క్రాంతి, నాయకులు బాలరాజు, సల్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీకే సాధ్యం



**ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్ :** మండలంలోని గర్కనెట్ తండాలో నూతనంగా ఎమ్మెల్సీ సిడిపి నిధుల నుండి మంజూరైన ఐమాక్స్ లైట్లును శాసనమండలి సభ్యులు ఎంసి కోటిరెడ్డి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో అభివృద్ధి చెందాలంటే,అది బిఆర్ఎస్ పార్టీ ద్వారానే సాధ్యమైతుందని అన్నారు.అనంతరం తండాలో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, గిరిజన తండాలో ఎమ్మెల్సీ సిడిపి నిధుల ద్వారా రెండు లక్షల రూపాయల నూతన ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసినందుకు వారికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజుయాదవ్,మాజీ బిఆర్‌యస్ మండల అధ్యక్షుడు బీవీ రమణ రాజు,తాజా మాజీ సర్పంచ్ బిక్షాబిక్షా నాయక్,జువ్విచెట్టు తండా మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా గడ్డం శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని శోభనాద్రిపురం ప్రాధమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికయ్యారు. గురుపూజోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో కలెక్టర్, అడిషన్ కలెక్టర్, డీఈవో సత్యనారాయణ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. అనంతరం గడ్డం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ శోభనాద్రిపురం మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో తాను వచ్చిన సంవత్సరం కాలంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించానని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా కృషి చేశానన్నారు. ఈ అవార్డుతో తనపై బాధ్యత పెరిగిందన్నారు. తాను చేసిన పనిచేసే పాఠశాలను జిల్లాలో ముందు వరుసలో నిలపడానికి కృషి చేశానని అన్నారు.

## పులిహోర, పెరుగు అన్నం వితరణ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** వాసవీ,జగిని టెక్స్ టైల్స్ అధ్వర్యంలో గణేష్ నిమజ్జన శోభా యాత్ర సందర్భంగా పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ నందు పట్టణ ప్రజలకు పులిహోర,పెరుగన్నం వితరణ కార్యక్రమం గత పది సంవత్సరాలనుండి నిర్వహించబడుతుంది. ఇట్టి పులిహోర, పెరుగన్నం, కిచిడి వితరణ కార్యక్రమానికి ప్రతీ సంవత్సరం లానే భక్తులు అందరూ వినియోగించుకున్నారు..ఈ కార్యక్రమునకు ముఖ్య అతిధిగా విచ్చేసిన అడిషనల్ ఎస్పీ రమేష్, డిఎస్‌పి కె శివరాంరెడ్డి,టూ టౌన్ ఎస్ఐ సైదులు కార్యక్రమాని ప్రారంబించినారు.జగిని వెంకన్న,కోటగిరి రామకృష్ణ,కాసం శేఖర్,వేరేల్లి సతీష్,శోభా రాణి, అశోక్,రామన్న తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇక సింగరేణి కార్మికులకు సూపర్ స్పెషాలిటీ సేవలు




**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** ఏఐటియూసి డిమాండ్ లో భాగంగా సింగరేణి కార్మికులకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులోనికి రానున్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) ప్రధాన కార్యదర్శి కె రాజ్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక శేషగిరి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి ఆస్పత్రుల్లో సరైన వైద్యం అందడం లేదని, కార్మికుల నుండి వివిధ ఛార్జీల రూపంలో డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు యూనియన్ దృష్టికి తీసుకురావడంతో యూనియన్ నేతలు హైదరాబాద్‌లో జరిగిన స్ట్రక్చర్ మీటింగ్‌లో చైర్మన్‌తో చర్చించినట్లు తెలిపారు. యాజమాన్యం ఏటా రూ.500 కోట్లు ఖర్చుచేసినా కార్మికులకు ఇబ్బందులు తప్పడం లేదని అందుకు గానూ సంగరేణి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సేవలు అందించాలని డిమాండ్ చేశామన్నారు. ఇందుకు యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నెలకొల్పడానికి, ఆస్పత్రి నిర్వహణ ఆసక్తి తెలియజేయాలని నోటిఫికేషన్ జారీ చేసింది. అందిన వివరాల మేరకు ఆస్పతిని ఎంపిక చేసి వారితో లీజు ఒప్పందం చేసుకునేందుకు యాజమాన్యం ఆసక్తిగా ఉందని తెలిపారు. ఇది సింగరేణి కార్మికులకు శుభవార్తని, కార్మికులకుటుంబాలు, రిటైర్డ్ కార్మికులు, అంసఘటితకార్మికులకు త్వరలో సూపర్ స్పెషాలిటీసేవలు అందుతాయని చెప్పారు. ఈ సమావేశంలో గుర్తింపుసంఘం కేంద్రకమిటీ నాయకులు వంగా వెంకట్, జి వీరస్వామి, కార్పోరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్వి రమణ మూర్తి, యూనియన్ నాయకులు బండారు మల్లయ్య, మండల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సారపాక ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సారపాక వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ సందర్భంగా గురుపూజోత్సవం కార్యక్రమాన్ని ఐటిసి పిఎస్‌పిడి నందు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బూర్గంపాడు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులైన లెనిన్ నగర్ సారపాక ప్రభుత్వ పాఠశాలకు చెందిన టి రమేష్‌ని, ఇరవెండి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఎం సత్యనారాయణని, తాళ్లగొమ్మూరు ప్రభుత్వ పాఠశాలకు చెందిన డి విజయ కుమారిని, సారపాక ప్రభుత్వ పాఠశాలకు చెందిన దడంశెట్టి విరజని, గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన మరపాక గంగభవానిని, బూర్గంపాడు ప్రభుత్వ పాఠశాలకు చెందిన రెడ్డి నాగమల్లేశ్వరిని, భద్రాచలం పబ్లిక్ స్కూల్‌కి చెందిన నవీన్ వీరగానిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐటిసి పిఎస్‌పిడి సారపాక యూనియన్ హెడ్, రోటేరియన్ శైలేందర్ కుమార్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఒక పండుగలాగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం క్లబ్ ప్రెసిడెంట్ రోటేరియన్ కునిశెట్టి రాంబాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి ఎనలేదని కొనియాడారు. అంతే కాక ఈకార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రకు అనుబంధంగా భద్రాచలం పబ్లిక్ స్కూల్ యొక్క నూతన ఇంటరాక్ట్ క్లబ్‌ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జనరల్ మేనేజర్ హెచ్‌ఆర్ శ్యామ్ కిరణ్, చెంగల్ రావు, డిపి రాయ్, క్లబ్ సెక్రటరీ చాంద్ బాషా, రోటేరియన్లు సాయిరాం, రంజిత్ కుమార్, చంద్రశేఖర్ యాగీ, ప్రతాప్ కుమార్, కేవిఎస్ గోవిందరావు, ఏసోబు, రొటరాక్టర్ ప్రెసిడెంట్ విద్యావాని, సెక్రటరీ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో కాంట్రాక్టర్ గడపర్తి శ్రీనివాస్ అనుమానాస్పద మృతి







**ప్రజాపక్షం/ఇల్లెందు:** ఖమ్మం జిల్లాకు చెందిన కారేపల్లి మండలం మొట్లగూడెం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ గడపర్తి శ్రీనివాస్(50) శుక్రవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు గడపర్తి శ్రీనివాస్ ఇల్లెందు మున్సిపల్ పరిధిలో కాంట్రాక్టర్‌గా పలు పనులను నిర్వహించారు. గడపర్తి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు(డీ.వి.)కి దగ్గరి బంధువు. గత కొద్ది రోజులుగా డీ.వి.కి మృతుడు గడపర్తి శ్రీనివాస్‌కు ఇరువురి మధ్య ఆర్థిక లావాదేవీల్లో గత రెండేళ్లుగా బేధాభిప్రాయాలు వచ్చినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. గతంలో పలువురు పెద్దమనుషుల సమక్షంలో ఇరువురి మధ్య ఆర్థిక లావాదేవీలకు సంబంధించి లెక్కలు చేసినప్పటికీ శ్రీనివాస్‌కు అన్యాయం జరిగినట్లు బంధువులతో ఆవేధన వ్యక్తం చేసినట్లు బంధువులు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం సైతం పెద్దల సమక్షంలో ఆర్థిక లావాదేవీలకు సంబంధించి సమస్య పరిష్కరించగా గడపర్తి శ్రీనివాస్ తనకు అన్యాయం జరిగిందని ఆవేధనకు గురయ్యారు. తనకు జరిగిన అన్యాయం జీర్ణించుకోలేని గడపర్తి శ్రీనివాస్ మొట్లగూడెంలోని తన వ్యవసాయ భూమి వద్ద కారులో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆగ్రహించిన కుటుంబసభ్యులు మృతదేహాన్ని మాజీ మున్సిపల్ ఛైర్మన్ డీ.వి. ఇంటికి తీసుకెళ్లి నిరసన వ్యక్తం చేశారు. అందులో భాగంగా మృతుని కుటుంబసభ్యులు మాజీ మున్సిపల్ ఛైర్మన్ డీ.వి. కారు అద్దాలను, పలు వస్తువులను ధ్వంసం చేశారు. శ్రీనివాస్ మృతికి డీ.వి.పై అనుమానం వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులు నిరసన వ్యక్తం చేయడంతో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మృతుని భార్య గడపర్తి రమ కారేపల్లి పోలీసు స్టేషన్‌లో తన భర్త గడపర్తి శ్రీనివాస్ మృతుకి మాజీ మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు(డీ.వి.) కారణమంటూ ఫిర్యాదుచేసి న్యాయం చేయాలని పోలీసులను వేడుకున్నారు.

# రాళ్లబంధం వాగును పట్టించుకోండి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని చెరువుమాధారం మంగాపురంతండా గ్రామాల మధ్య ఉన్న రాళ్ల బంధం వాగు ను పట్టించుకోవాలని రైతు సంఘం మండల అధ్యక్షుడు పాల్తీయ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం రాళ్లబంధం వాగు ను పార్టీ ప్రతినిధులు సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాకాలం వస్తే రాళ్లబంధం వాగు పొంగి చప్టా తెగిపోతుందని అన్నారు. దీని వలన చెరువుమాధారం, మంగాపురం, వల్లభి, రాయగూడెం తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయని అన్నారు. నిత్యం రాకపోకలు సాగించే రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. 2023 లో అప్పటి ప్రభుత్వం 25 లక్షలతో పనులు చేపట్టేందుకు శంఖుస్థాపన చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. వాగు ఇబ్బందులు లేకుండా శాశ్వత పనులుచేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు భూక్యా రాములు, గుగులోత్ వెంకటేశ్వర్లు, పగిడిపత్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులు లేక అందని బోధనలు

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు విద్యార్థుల సంఖ్యను బట్టి భాషా సంబంధించిన ఉపాధ్యాయులకు, సబ్జెక్టుకు రెండు చొప్పున ఉపాధ్యాయులను నియమించాల్సిన ఉంది. ఇక్కడ ఉపాధ్యాయులు లేకపోవడం వలన విద్యార్థులకు విద్యాబోధనలు అందరి దుస్థితి ఏర్పడింది. వివరాల్లోకి వెళితే ఉండవెల్లి మండల పరిధిలోని బొంకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు, 250 మంది విద్యార్థిని విద్యార్థులు విద్యాబోధనలో సాగిస్తున్నారు. పాఠశాల యందు తొమ్మిది మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా, నలుగురు మాత్రమే ఉండడం వలన సబ్జెక్టుల వారిగా విద్యార్థులకు బోధనలు అందడం లేదని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఉపాధ్యాయుల నియామకాలు లేకపోవడం వలన, గత 24,25 సంవత్సరంలో డిప్టేషన్ మీదుగా ఇక్కడ ఉపాధ్యాయుల నియమించి విద్యార్థులకు బోధనలు సాగించేవారు. ఈసారి పరిస్థితి భిన్నంగా మారడంతో ఉపాధ్యాయుల కొరత వేధించడం వలన సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు బోధనలు అందక చాలామంది విద్యార్థులు వెనుకబడి పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ పాఠశాలలో పునర్ ప్రారంభమై నాలుగు నెలల కాలం కావస్తున్న విద్యాశాఖ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో బొంకూరు ఉన్నత పాఠశాలను విద్యార్లుకు తీవ్ర సమస్యగా ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అర్థమయ్యే విధంగా బోధనలు సాగించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థి తలిదండ్రులు కోరుతున్నారు. బొంకూరు జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి మాట్లాడుతూ లాంగ్వేజ్ భాష, ఉపాధ్యాయులు , విద్యార్థులు సంఖ్యను బట్టి ఇద్దరు నియమించాల్సి ఉండగా సబ్జెక్టులు ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యను బట్టి ఇద్దరు నియమించాల్సి ఉండగా సబ్జెక్టులు ఉపాధ్యాయులు లేకపోవడం వలన విద్యార్థులకు భోదనలు అందివ్వడం లేదని తెలిపారు.

## అనంతారంలో అన్నదానం

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** అనంతారం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి గుడిలో ఉన్నటువంటి విఘ్నేశ్వర స్వామి పూజా కార్యక్రమంలో ఎస్ఐ బాదావత్ రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, అధికారులు మురళి, తిరుపతి, అనంతారం కాంగ్రెస్ పార్టీనాయకులు కోర్సా రమేష్, ఉసికల వెంకటేశ్వర్లు, మలకం వీరభద్రంలు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాని వారు ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పాము కాటుకు మహిళ మృతి

**ప్రజాపక్షం/పినపాక:** మండల పరిధిలోని పాతరెడ్డిపాలెం గ్రామానికి చెందిన పప్పుల మహాలక్ష్మి పాముకాటుతో శనివారం మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు అదే గ్రామంలో పొలంలో పని చేస్తున్న క్రమంలో పాము కరిసింది అనుకుని ఏమరపాటుగా ఉండటంతో అది విషమించి హాస్పిటల్‌కు తరలించినప్పటికీ ఫలితం లేకపోవడంతో మృతి చెందినట్లు తెలిపారు.

## విజయ్‌కు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** నేలకొండపల్లి మండలంలోని చెన్నారం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నందు భౌతిక శాస్త్రం ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఎ.విజయ్ కుమార్ కు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయఅవార్డు అందుకున్నారు. శనివారం ఖమ్మం కలెక్టరేట్లో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు బహుమతి కార్యక్రమం లో ఖమ్మం అడిషనల్ కలెక్టర్ శ్రీజా విజయ్ కుమార్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రశంసా పత్రం ను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయలు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, మండల , పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు విజయ్ కుమార్ ను అభినందించారు.

## కుక్కల దాడిలో లేగదూడ మృతి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలం లోని చెరువుమాధారంలో కుక్కల దాడిలో లేగ దూడ మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన తెల్లగొర్ల అనిల్ అనే రైతు కు చెందిన లేగ దూడ ను శనివారం కుక్కల దాడి చేసి చంపేశాయి. అప్పుడే పుట్టిన లేగ దూడ ను పశువుల కొట్టంలో ఫడుకోబెట్టాడు. ఒక్కసారిగా కుక్కల గంపు వచ్చి లేగదూడ ను ఈడ్చుకూంటు తీసుకెళ్లాయి. గుంపు అంతా కలిసి చంపేశాయి. అంతే కాకుండా మరి కొన్ని పశువులను పరుగులు తీయించాయని స్థానికులు పేర్కొన్నారు. తక్షణమే అధికారులు స్పందించి కుక్కల బెదదను నివారించాల్సిన అవసరం ఉందని పలువురు కోరారు.

## వరి పొలాల పరిశీలన

**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని మల్లాయిగూడెం గ్రామం లో శనివారం బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశించిన వరి పొలాలను మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో బ్యాక్టీరి యా ఆకు ఎండు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందనీ, ఈ తెగులు ఆశించినప్పుడు ఆకులపైన పసుపు రంగు మచ్చలు ఏర్పడి, అంచుల వెంబడి అల మాదిరిగా ఎండిపోవడం జరుగుతుందనీ, ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పై పాటుగా నత్రజని ఎరువులను వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాజుల శ్రీను, దాసరి గోపి, తదితరులు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం





**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** వినాయక నిమజ్జనోత్సవ కార్యక్రమం రఘునాథపాలెం మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. వినాయకచవితిని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో మండపాలను ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు గణనాథునికి పూజలు నిర్వహించారు. కుంకుమ పూజలు, సరస్వతి పూజలతో పాటు అన్నదానాలు నిర్వహించారు. పూజలు అందుకున్న గణనాథుల నిమజ్జనోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. కోలాటాలు, డప్పులు, డిజెలు, బాణాసంచా, యువత కేరింతల మధ్య ఆయా గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించి చెరువుల్లో, కాలువల్లో గణనాథులను నిమజ్జనం చేశారు. నిమజ్జన సందర్భంగా గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. పలు గ్రామాల్లో వినాయక మండపాల వద్ద లడ్డు వేలం పాటలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న లడ్డును దక్కించుకునేందుకు పలువురు భక్తులు పోటీపడ్డారు.

# సిఎస్‌బి బ్యాంక్ ఆధ్వర్యలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**ప్రజాపక్షం/అశ్వాపురం:** బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా భావి భారతానికి గొప్ప పౌరులుగా తీర్చిదిద్దే శక్తి కేవలం ఒక్క ఉపాధ్యాయులకే ఉంటుందని ఉపాధ్యాయలుందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నామని అశ్వాపురం సిఎస్‌బి బ్యాంక్ మేనేజర్ ఏడుకొండలు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వాపురంలో ప్రధాన రహదారి వెంబడి పోలీస్ స్టేషన్ ఎదురుగా నూతనంగా సిఎస్‌బి బ్యాంకును ప్రారంభించామని, బంగారంపై రుణాలు అత్యంత వేగంగా తక్కువ తరుగుతో అత్యధిక గ్రాము రేటుతో ఇచ్చేది మా సిఎస్‌బి బ్యాంక్ మాత్రమే అని ఇది ఆర్బిఐ కంట్రోల్‌లోనే ఉంటుందని, అన్ని బ్యాంకులు మాదిరిగానే సిఎస్‌బి బ్యాంక్ పని చేస్తుందని అత్యంత వేగంగా సులువుగా రుణాలు అందజేస్తామని అన్నారు. ఈసందర్భంగా అశ్వాపురంలోని ఎమిలీ పబ్లిక్ స్కూల్ నందు పని చేస్తున్న బోధనా సిబ్బందిని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించి, మిఠాయిలు పంపి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి వేడుక చేసుకోవడం సంతోషకరంగా ఉందని, మేము విద్యార్థి స్థాయి నుండి ఈ రోజు గొప్ప గొప్ప స్థాయిలో ఉండటానికి కేవలం మా గురువులే అని అన్నారు. అనంతరం వారు బ్యాంకు సేవలు గురించి మాట్లాడుతూ బ్యాంకు ఖాతా ప్రారంభం మొదలు రుణాలు వరకు త్వరగా చేసేది మాత్రం మా సిఎస్‌బి బ్యాంక్ మాత్రమే అని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ములకలపల్లి గోపినాథ్ మాట్లాడుతు మమ్మల్ని గుర్తించి సత్కరించినందుకు సిఎస్‌బి బ్యాంక్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల నిర్మాణానికి ఫారెస్ట్ అనుమతులు ఇవ్వాలి



## పిసిసిఎఫ్ సువర్ణకి ఎమ్మెల్యే పాయం వినతి

**ప్రజాపక్షం/మణుగూరుః** పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం మణుగూరులో పర్యటించిన ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ సువర్ణని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలలలో పలు గ్రామాలు, పంచాయతీలు ముఖ్యంగా గిరిజన ప్రాంతాలు రహదారులు లేక రవాణా సౌకర్యాల విషయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. విద్య, వైద్యం, మార్కెట్ వంటి సదుపాయాలను చేరుకోవడం చాలా కష్టంగా మారింది అన్నారు. రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ ఫారెస్ట్ అనుమతులు రాక గిరిజన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గం లో చాలా గిరిజన గ్రామాలు రహదారులు లేక అభివృద్ధికి నోచుకోవడం లేదని కావున రహదారుల నిర్మాణానికి ఫారెస్ట్ అనుమతులు ఇవ్వాలని కోరారు.

# వ్యవసాయ పథకాలపై అవగాహన




**ప్రజాపక్షం/మణుగూరుః** మండల పరిధిలోని గుట్టమల్లారం రైతు వేదిక నందు అసిస్టెంట్ కలెక్టర్ సౌరభ్ శర్మ, ఐఎఎస్ పర్యటించారు. మణుగూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి తాతారావు, డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సౌరభ్ శర్మకి డివిజన్ లోని వ్యవసాయ పంటలు, వ్యవసాయ పథకాలు గురించి వివరించారు. రైతు భరోసా, రైతుబీమా, పంటల నమోదు, పంట కోత ప్రయోగాలు, ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, బయో చర్కోల్, కంపోస్టు తయారీ, మునగ సాగు, ఎరువుల, పురుగు మందుల నాణ్యత పరిశీలన తదితర అన్ని విషయాలపై సమీక్షించారు. పంటల బీమా ప్రకృతి వైపరీత్యాలు కలిగినప్పుడు తీసుకొనే చర్యలు గురించి పరిశీలించారు. రసాయన ఎరువుల వాడకం, రైతులకు వ్యవసాయ శాఖ వారు ఇచే శిక్షణ కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో లు వెంకటేశ్వర్లు, ఛటర్జీ, రాహుల్ రెడ్డి, ఏఈఓ లు కొమరం లక్ష్మణరావు, నాగేశ్వరరావు, హారిక, రమేష్, రమాదేవి, సౌమ్య, వ్యవసాయ శాఖ సిబ్బంది సత్యనారాయణ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసరావుకు మంత్రి తుమ్మల నివాళి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఇటీవల మృతిచెందిన కుతుంబాక శ్రీనివాసరావుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాళులర్పించారు. శనివారం ఖమ్మం నగరంలోని నెహ్రూ నగర్‌లో గల శ్రీనివాసరావు స్వగృహంకు వెళ్లి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. నాగార్జున గ్రామీణ బ్యాంకులో శ్రీనివాసరావు అందించిన సేవలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొనియాడారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వివిపాలెం సొసైటీ ఛైర్మన్ రావూరి సైదుబాబు, కార్పొరేటర్ కమర్తపు మురళి, సాధు రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విరబూసిన స్నేహబంధం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఏడేళ్ల ఎడబాటు కానీ వారి హృదయాల్లో మాత్రం నిన్నటి తరగతి గదుల జ్ఞాపకాలే కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కెజిబివి)లో చదివిన స్నేహితులు ఒకరినొకరు మరిచి పోలేకపోయారు. కెజిబివిలో చదివిన రోజులు గుర్తు చేసుకుందామన్న ఆలోచన వారిని మళ్లీ ఒక వేదికపైకి తీసుకు వచ్చింది. ఓ వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసుకుని అందరూ కలుసుకునేలా ఏర్పాటు చేశారు. శనివారం వెలుగుమట్ల కెజిబివి పాఠశాలలో కలుసుకున్న విద్యార్థినిలు సరదాగా గడిపారు. పాఠశాలలో జరిగిన చిన్న చిన్న సంఘటనలను, జ్ఞాపకాలను, ఆటపాటలు, ఒకరిపై ఒకరు సరదాగా వేసుకున్న జోకులను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. తమ జీవితానికి మార్గదర్శులైన గురువులను శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. సరదాగా ఆటపాటలతో సందడిగా గడిపారు.

# ఘనంగా జర్నలిస్ట్ డే వేడుకలు



**ప్రజాపక్షం/పినపాకః** ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తున్న జర్నలిస్టు సోదరుల సేవలు మరువలేని అని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో నిర్వహిస్తున్న జర్నలిస్టు డే వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజల సమస్యలను ప్రభుత్వాలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారం దిశగా ముందుకు సాగుతుండే వ్యక్తులు జర్నలిస్టులన్నారు. మండల జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ,ఇళ్ల స్థలాలు కొరకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తను సానుకూలంగా స్పందించారు. పినపాక మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులను జర్నలిస్టుల ఆధ్వర్యంలో సన్మాన నిర్వహించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందించారు. అనంతరం జర్నలిస్టు డే సందర్భంగా జర్నలిస్టులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సీఐ వెంకటేశ్వర్లు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహల్దార్ గోపాల కృష్ణ, ఎంపీడీవో సునీల్ కుమార్, సీఐ వెంకటేశ్వరరావు, ఎంఈఓ నాగయ్య, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శృతి, ఎస్ఐ సురేష్, ఏపిఓ వీరభద్ర స్వామి, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ బృహస్పతి, ఉపాధ్యక్షులు కట్ట శ్రీనివాసరావు, ట్రెజరర్ మహేష్, సీనియర్ పాత్రికేయులు గంగాధర్, బొల్లె నరేష్,శంకర్, నాగేందర్, భాస్కర్ వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సాయి కిరణ్ మృతికి నివాళి



**ప్రజాపక్షం/కూసుమంచి:** బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, చౌటపల్లి గ్రామ వాసి నూకల మల్లయ్య కుమారుడు శనివారం బలవ్మరణం చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల నాయకులు పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ప్రధాన కార్యదర్శి అసిఫ్ పాషా, జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న, మాజీ ఎంపీటీసీ జర్పుల బాలాజీ నాయక్, మాజీ సర్పంచ్ బానోత్ కిషన్ నాయక్, సోషల్ మీడియా వడ్త్యా బాలకృష్ణ, దాసరి వెంకన్న, ఎస్కే అల్లి, మంద ప్రసాద్, మక్కాపల్లి రామకృష్ణ, భారీ రమేష్, కట్ల నాగేశ్వరరావు, నలగంటి నాగయ్య, ఆడెపు సతీష్, బుర్ర శ్రీను, దామళ్ళ కోటి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా నాగేశ్వరరావు



**ప్రజాపక్షం/ఏన్కూరు :** గురుపూజోత్సవం సందర్భంగా ఐటీడీఏ భద్రాచలం గిరిజన భవన్ లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఏన్కూరు మండలం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూల పోచారం పాఠశాలలలో తెలుగు భాషోపాధ్యాయులుగా పని చేస్తున్న డిఎస్ నాగేశ్వరరావు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును బి.రాహుల్ ఐఏఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ భద్రాచలం, డిప్యూటీ డైరెక్టర్ మణేమ్మ వారి చేతులు మీదుగా అందుకున్నారు. నేను బోధించే సబ్జెక్టులలో నూరు శాతం ఫలితాలు సాధిస్తూ గిరిజన సంక్షేమ శాఖ ప్రాజెక్టు ఆఫీసర్ లచే, డిప్యూటీ డైరెక్టర్ భద్రాచలం, ఖమ్మం వారిచే సన్మానాలు ప్రశంసలు పొందడం వలన నాపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావటం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, నాలుగో తరగతి ఉద్యోగస్తులు, విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.